teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151


# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 329 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## హెచ్ఆర్సీ నూతన చైర్ పర్సన్ బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మానవ హక్కుల కమిషన్ నూతన చైర్ పర్సన్, సభ్యులు నియామకం జరిగింది. గురువారం ఉదయం నాంపల్లి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్ పర్సన్ గా జస్టిస్ షమీమ్ అక్తర్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి, సభ్యులుగా శ్రీవది ప్రవీణ, కిషోర్ సంతకాలు చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు.

## నగవాసులకు మెట్రో చార్జీల మోత తప్పదా..?

అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయ్

పిడుగులాంటి వార్త మెట్రో చెప్ప బోతోందనేది ప్రచారం

.. వివరాలు 2లో

## నేడు ములుగులో భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్

పాల్గొననున్న మంత్రులు పొంగులేటి, సీతక్క

.. వివరాలు 2లో



# గ్రూపు-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్

### విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దు

- రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన కోర్ట్
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోవడానికి అవకాశం




తెలంగాణలో గ్రూపు-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశాలు చేసింది. అయితే అప్పటివరకు ఎంపిక అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది.

హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): గ్రూపు-1 పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాదాపు 20 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన కోర్టు తుది విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. మరోవైపు గతకొన్ని రోజులుగా గ్రూపు-1పై రాజకీయ రచ్చ నడుస్తోంది. గ్రూప్-1 పరీక్షపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మిగతా 2 లో

## రాష్ట్రంలో మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

- భారత వాతావరణ కేంద్రం వెల్లడి
- ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని మూడు జిల్లాలకు భారత వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాలు, చెట్ల కింద ఉండొద్దని సూచనలు చేసింది. అలాగే పలు జిల్లాలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. రైతులు సైతం తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులను హెచ్చరించింది.





## రేవంత్ పాలనలో తెలంగాణ రైసింగ్ కాదు ఫాలింగ్

- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపనలు
- ఆదాయ క్షీణతపై స్పందించిన హరీష్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): రేవంత్ పాలనలో తెలంగాణ రైసింగ్ కాదు, ఫాలింగ్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయ క్షీణతపై స్పందించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన విమర్శలు

మిగతా 2 లో

## మందుబాబులకు మరో షాక్

- మరోసారి మద్యం ధరలు పెంపుకు అవకాశం
- కనీసం 10 శాతం పెంచనున్న ధరలు
- లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): మందుబాబులకు షాకింగ్ న్యూస్ త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం

మిగతా 2 లో

## రవాణా మార్గాలు అవసరమే.. చారిత్రక కట్టడాలు అవసరమే

- మెట్రో 2వ దశ నిర్మాణంపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు
- మెట్రో పనులపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం
- పురావస్తుశాఖ గుర్తింపు కట్టడాల వద్ద పనులు చేయద్దని స్పష్టం



హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో 2వ దశ నిర్మాణంపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. నగరంలోని పాతబస్తీ గుండా నిర్మిస్తున్న మెట్రో మార్గం పనులపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్ పై గురువారం

మిగతా 2 లో



## సోనీ కార్యాలయాన్ని సందర్శించిన రైజింగ్ ప్రతినిధి బృందం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సందర్శన
- అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు

## ఐపీఎల్ -2025లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల కలకలం

- ఇప్పటికే లీగ్‌లోని 10 జట్లకు హెచ్చరికలు
- హాట్ ఫేవరేట్ టీమ్ ఫ్రాంచైజీలను కాంటాక్ట్ చేసినట్లు వినికిడి
- ఆరోపణలపై ఎంక్వైరీ మొదలు పెట్టినట్లు సమాచారం
- ఆధారాలు ఇవ్వాలని బీసీసీఐని కోరిన పోలీసులు



హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): ఐపీఎల్ -2025లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రసిద్ధ క్రికెట్ లీగ్‌లో అవినీతికి పాల్పడేలా, ప్రలోభపెట్టడానికి అనేక ప్రయత్నాలు

మిగతా 2 లో



## యమునా నది పునరుద్ధరణ ప్రయత్నాల సమీక్షలో ప్రధాని

పర్యవేక్షణలో సాంకేతిక వినియోగించాలి మోదీ

02

## వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టంపై నేతలకు అవగాహనా కసరత్తు

- హైదరాబాద్ పార్టీ ఆఫీసులో బీజేపీ నేతలకు
- వర్క్ షాప్ : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వాఖ్యలు



02



## జీఓ 21 వెంటనే రద్దు చేయాలి

- యూనివర్సిటీల పార్ట్ టైం ఉద్యోగులు డిమాండ్
- సెక్రటేరియట్ ముట్టడికి యత్నం.. నెలకొన్న ఉద్రిక్తత
- పలువురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

02

### కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కు

## సెక్యూరిటీలుగా పని చేస్తున్నారు

మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపనలు



హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది పోలీసులు కాంగ్రెస్ పార్టీ సెక్యూరిటీలుగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి బీఆర్ఎస్

మిగతా 2 లో

# నేడు ASI రక్షిత స్మారక చిహ్నాలకు ఉచిత ప్రవేశం

### ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నిర్ణయం

### సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రకటన





న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నేడు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ASI రక్షిత స్మారక చిహ్నాలలోకి భారత పురావస్తు సర్వే ఉచిత ప్రవేశాన్ని ప్రకటించింది. దేశంలోని గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని అన్వేషించడానికి సందర్శకులను ప్రోత్సహించడమే ASI యొక్క ఈ చొరవ లక్ష్యం అని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు వేలకు పైగా స్మారక చిహ్నాలు మరియు ప్రదేశాలు తమ రక్షణలో ఉన్నందున, దేశ చారిత్రక వారసత్వం మరియు నిర్మాణ అద్భుతాలతో తిరిగి కనెక్ట్ అవ్వడానికి %ూూ×% ఈ అవకాశాన్ని అందిస్తోందని పేర్కొంది. ఈ సంవత్సరం, విపత్తు మరియు సంఘర్షణల నుండి ముప్పులో ఉన్న వారసత్వం అనేది ఈ దినోత్సవం యొక్క ఇతివృత్తం.

## గ్రూపు-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్



మొదటి పేజీ తరువాయి

తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. గ్రూపు-1 నియామకాల్లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందన్నారు. పరీక్ష రాయని 10 మందికి ఫలితాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పరీక్షను వెంటనే రద్దు చేసి సీబీఐ విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు. ఇలా కౌశిక్‌రెడ్డితో పాటు మరికొందరు విపక్ష నేతలు సైతం గ్రూపు-1పై విమర్శలు గుప్పించిన నేపథ్యంలో రంగంలోకి దిగిన టీజీపీఎస్సీ ఆరోపణలను ఖండించింది. కొందరు దురుద్దేశంతోనే గ్రూపు-1 పరీక్షపై అసత్య ప్రచారం చేస్తున్నారని టీజీపీఎస్సీ మండిపడింది. ప్రొటోకాల్ ప్రకారమే నిపుణులతో వాల్యుయేషన్ చేయించినట్లు తెలిపింది.

## నేడు ములుగులో భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమం

### పాల్గొననున్న మంత్రులు పొంగులేటి, సీతక్క







ములుగు, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): నేడు ములుగు జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పర్యటించనున్నారు. ఉదయం 08:30 బేగంపేట్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ లో ములుగుకు బయలుదేరి, 09:15 ములుగు జిల్లా, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వద్ద హెలిపాడ్‌కి చేరుకుని, 10:00 వెంకటాపూర్ మండలంలోని పివిసి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి 12:00కు ములుగు డిగ్రీ కాలేజీకి బయలుదేరి 12:30 ములుగు డిగ్రీ కాలేజీ వద్ద హెలిపాడ్‌కి చేరుకుని, అక్కడి నుండి హెలిక్యాప్టర్ లో బయలుదేరి ఆదిలాబాద్ కు చేరుకోనున్నారు.

## నగవాసులకు మెట్రో చార్జీల మోత తప్పదా..?




హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): నగవాసులకు మెట్రో చార్జీల మోత తప్పదా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. జంట నగరాల పరిధిలో నిత్యం లక్షల్లో జనం మెట్రో రైలులో ప్రయాణిస్తున్నారు. హెవీ ట్రాఫిక్, వాయు కాలుష్యం బారీ నుంచి తప్పించుకునేందుకు మెజారిటీ నగర ప్రజలు మెట్రోను ఆశ్రయిస్తున్నారు. ఈ తరుణంలో హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఓ పిడుగులాంటి వార్త చెప్పబోతోందనే ప్రచారం జోరుగా జరుగుతోంది. వివరాల్లోకి వెళితే గత ఫెనాన్షియల్ ఇయర్ ముగిసేసరికి మెట్రో రైల్ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ రూ.6,500 కోట్ల నష్టాల్లో ఉన్నట్లుగా ఇటీవలే ప్రకటించింది. అయితే, కరోనా సమయంలో తాము తీవ్రంగా నష్టపోయామని మెట్రో చార్జీలు వెంటనే పెంచాలంటూ 2022లో నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ ను కోరింది. దీంతో, అప్పటి ప్రభుత్వం ఫేర్ ఫిక్సేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా వారు మెట్రో రైల్వే ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ యాక్ట్-2002 కింద ఓ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రతిపాదనలు, ప్రయాణికుల అభ్యంతరాలు పరిశీలించిన ఫేర్ ఫిక్సేషన్ కమిటీ చార్జీల పెంపునకు ఓకే చెప్పింది. కానీ, అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా అనూహ్యంగా అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అందుకు నో చెప్పింది. ప్రస్తుతం పరిణామాల నేపథ్యంలో ఎల్ అండ్ టీ భారీ నష్టాలు చవిచూస్తున్న వేళ చార్జీల పెంపు తప్పేలా కనిపించడం లేదు. అయితే, ఇటీవలే బెంగళూరు మెట్రో చార్జీలు 44 శాతం పెరిగాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో కనిష్ట ఫేర్ రూ.10, గరిష్టంగా రూ.60 ఫేర్ ఉండగా ఆ చార్జీలపై ఎంత మేర చార్జీలు పెంచుతారనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటికే మెట్రో రూ.59 హాలిడే సేవర్ కార్డును రద్దు చేయగా రద్దీ వేళల్లో రూ.10 శాతం డిస్కౌంట్‌ను కూడా ఎత్తివేసిన విషయం తెలిసిందే.

## రేవంత్ పాలనలో తెలంగాణ "రైసింగ్ కాదు" ఫాలింగ్

మొదటి పేజీ తరువాయి



చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి గణనీయంగా పడిపోతుండటం ఆందోళనకరమని అన్నారు. ఇటీవల విడుదలైన కాగ్ రిపోర్ట్ ప్రకారం రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం 2023-24లో రూ. 1,24,146.19 కోట్లు కాగా, 2024-25 నాటికి రూ.1,24,054.38 కోట్లకు తగ్గిందని తెలిపారు. దీంతో ప్రభుత్వ ఆదాయంలో రూ. 91.81 కోట్ల తగ్గుదల నమోదైందని అన్నారు. కరోనా మహమ్మారి సమయం లో తప్ప రాష్ట్రంలో ఇంతటి తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదని చెప్పారు. అంతేగాక 2014-15 నుండి 2022-23 వరకు బీఆర్ఎస్ పాలన లో తెలంగాణ 12 శాతం సీఏజీఆర్ తో సొంత పన్నుల ఆదాయ వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, అవగాహన లేని పాలన రాష్ట్ర వృద్ధి తగ్గుదలకు కారణమయ్యాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## మందుబాబులకు మరో షాక్

మొదటి పేజీ తరువాయి

పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రెండు, మూడు విధానాల్లో లిక్కర్ ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు. అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన సంగతి తెలిసిందే. బీర్ల ధరలను 15 శాతం వరకు పెంచుకునేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. ఉత్పత్తిదారుల విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలను అధ్యయనం చేసిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

## యమునా నది పునరుద్ధరణ ప్రయత్నాల సమీక్షలో ప్రధాని


న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): యమునా నది ప్రస్తుత స్థితిని అంచనా వేయడానికి మరియు దాని శుభ్రపరచడం మరియు పునరుజ్జీవనం కోసం కొనసాగుతున్న మరియు భవిష్యత్తు ప్రణాళికలను చర్చించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం న్యూఢిల్లీలో ఒక సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. నదిని శుభ్రపరచడానికి ఏజెన్సీ వారీగా కార్యాచరణ ప్రణాళికను సమావేశంలో సమీక్షించారు. మురుగునీటి శుద్ధి కర్మాగారాల పనితీరును పర్యవేక్షించడానికి అలాగే కాలువల్లో ప్రవాహాలను కొలవడానికి సూక్ష్మ-స్థాయి రియల్- టైమ్ డేటాను సేకరించడానికి అందుబాటులో ఉన్న ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని మోడీ సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా మరియు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో, ఢిల్లీ సమగ్ర నీటి నిర్వహణ కోసం అర్బన్ రివర్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించాలని మరియు దానిని సిటీ మాస్టర్ ప్లాన్‌తో అనుసంధానించాలని కూడా నిర్ణయించారు. ఛత్ పూజ పండుగను జరుపుకునే సమయంలో ఢిల్లీ ప్రజల అనుభవం మెరుగుపడాలని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

## సోనీ కార్యాలయాన్ని సందర్శించిన రైజింగ్ ప్రతినిధి బృందం




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన బృందానికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు-ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్‌ను వారితో పంచుకున్నారు. కాగా, అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి బృందం మారుబెనీ కంపెనీ ప్రతినిధులతో భేటీ అయింది. సుదీర్ఘ చర్చల అనంతరం జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు మార-ుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

## రవాణా మార్గాలు అవసరమే.. చారిత్రక కట్టడాలు అవసరమే



మొదటి పేజీ తరువాయి

విచారణ చేపట్టిన ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. నగరం అభివృద్ధిలో భాగంగా రవాణా మార్గాలు అవసరమే అయినప్పటికీ చారిత్రక కట్టడాలు కూడా అంతే అవసరం అని తెలిపింది. మెట్రో నిర్మాణాల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని వ్యాఖ్యానించింది. పురావస్తుశాఖ గుర్తించిన కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టవద్దని తేల్చి చెప్పింది. ఈ వ్యవహారంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలపాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన న్యాయస్తానం తదుపరి విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది.

## కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కు సెక్యూరిటీలుగా పని చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో సుప్రీం కోర్టు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఇచ్చిన ఆదేశాలపై ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఈసీ హెచ్ సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా ఇండిపెండెంట్ ఇన్వెస్టిగేషన్ టీంను ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని అన్నారు. రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా ఇన్వెస్టిగేషన్ చేయాలని కోరారు. ఆ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తో పాటు పలు సందర్భాల్లో కొంతమంది పోలీసుల అధికారులు ఇష్టమొచ్చిన కేసులు పెడుతున్నారని, కొంతమంది రేవంత్ రెడ్డి ప్రైవేట్ ముఠా గా పని చేస్తున్నారని త్వరలోనే పలువురు పోలీసు అధికారులకు చివాట్లు తప్పవని అన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు రీ ట్వీట్ చేసినా కేసులు పెడుతున్నారని, ప్రపంచంలో ఇలాంటి చర్యలు ఎక్కడా చూడలేదని పలువురు పోలీసుల అధికారులపై కేటీఆర్ మండిపడ్డారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టంపై నేతలకు అవగాహనా కసరత్తు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టంపై తమ పార్టీ నేతలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని పార్టీ ఆఫీసులో వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఈ వర్క్ షాప్ నిర్వహించారు. చట్టంపై పార్టీ నేతలకు అవగాహన ఉండాలని వర్క్ షాప్ నిర్వహించినట్టు తెలుస్తోంది. జిల్లాకు ముగ్గురు చొప్పున కమిటీలు వేసి ఈనెల 20 నుండి జిల్లాల్లోని నేతలకు, కార్యకర్తలకు చట్టం గురించి వివరించేందుకు జనజాగరణ అభియాన్ కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ సిద్ధం చేశారు. 15 రోజుల పాటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డుతో ఒవైసీ బ్రదర్స్ అనుచరులకే లాభం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్‌బోర్డును అడ్డం పెట్టుకొని దోపిడీచేస్తున్నారని అన్నారు. చట్టంలో కలెక్టర్‌కు అధికారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇందులో మహిళల భాగస్వామ్యం కూడా ఉందని భూములు లాక్కుంటారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇకపై నాయకుల ఇళ్లలో కాకుండా కంప్యూటర్‌లో ఉంటాయని చెప్పారు. వక్ఫ్‌బోర్డుతో ఎంత మందికి లాభం చేశారో రాహుల్, అసదుద్దీన్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో 70 శాతం వక్ఫ్ భూములను కాంగ్రెస్, ఒక మతానికి చెందిన నేతలు కబ్జా చేశారని అన్నారు. మసీదులు వేరు, వక్ఫ్ బోర్డు భూములు వేరని చెప్పారు. ఇదిలా ఉంటే వక్ఫ్ బోర్డు చట్టంలో మార్పులు చేయడం దేశవ్యాప్తంగా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. బీజేపీపై ప్రతిపక్షాలు విమర్శలు కురిపిస్తున్నాయి. పట్టణాలు నగరాల్లోనే కాకుండా వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా గ్రామాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో విమర్శలను తిప్పికొట్టాలని కమలం నేతలు నిర్ణయం తీసుకున్నారు.

## ఐపీఎల్ -2025లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల కలకలం

మొదటి పేజీ తరువాయి




జరుగుతున్నాయని, బీసీసీఐ అవినీతి నిరోధక, భద్రతా విభాగం ఇప్పటికే లీగ్‌లోని 10 జట్లను హెచ్చరించింది. 5 హాట్ ఫేవరెట్ టీమ్ ఫ్రాంచైజీలను కాంటాక్ట్ చేసినట్లు తాజాగా బీసీసీఐ ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలపై పోలీసులు ఎంక్వైరీ మొదలు పెట్టినట్లు సమాచారం. ఆధారాలు ఇవ్వాలని బీసీసీఐని పోలీసులు కోరారు. హైదరాబాద్‌కు చెందిన ఆ వ్యాపారవేత్త ఎవరనేదానిపై పోలీసులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. హైదరాబాద్‌కి చెందిన ఐదుగురు వ్యాపారవేత్తలపై పోలీసుల అనుమానిస్తున్నారు. అయితే క్రిక్‌బజ్‌లోని ఒక నివేదిక ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యాపారవేత్త టోర్నమెంట్‌లో పాల్గొనే వారితో స్నేహం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఏసీఎస్‌యూ విశ్వసిస్తోంది. హైదరాబాద్ బిజినెస్ మెన్ గతంలో కూడా ఇలాంటి అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారనే టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఏసీఎస్‌యూ హెచ్చరించింది.

## జీఓ 21 వెంటనే రద్దు చేయాలి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): జీఓ 21 వెంటనే రద్దు చేయాలని వివిధ యూనివర్సిటీల పార్ట్ టైం ఉద్యోగులు డిమాండ్ చేశారు. నేపథ్యంలోనే తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడికి యత్నించారు. నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే పలువులు ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పార్ట్ టైమ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వివిధ వర్సిటీల పార్ట్‌టైమ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే యూనివర్సిటీలో రిక్రూట్ మెంట్ చేపట్టాలని, లేదంటే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాగా, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక నియామకాల విధివిధానాలపై తీసుకొచ్చిన జీవో 21ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తోంది. 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని, యూజీసీ పే స్కేల్స్ వర్తింప చేసిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 12 విశ్వవిద్యాలయాల్లో 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులుగా కొనసాగుతున్నారని, తమను క్రమబద్ధీకరించిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్





మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి, గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం-2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.

గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు. ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు. భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు. సర్వే నెంబర్ లు మిస్ అవడం, తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని, ఇనాం భూములకు ఓ.అర్.సి., 38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన పుడు ధరణిలో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా , తప్పులు ఉన్నా, సెక్షన్ 4, సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. 3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

## ఇదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం





సంగెం, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు కోలాటాలు, డప్పు చప్పులతో కలసి భూభారతి చట్టం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విది విధానాలు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యేలా జిల్లా కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని, భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తేవడం జరిగింది. రాష్ట్రంలో తొలి విడతగా 4 మండలాల్లో అమలు చేస్తున్నామని,ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి అన్నారు. భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. రైతు భూముల సమస్యలకు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరణి పోర్టల్ లో ఏ ఒక్క నిర్దిష్టమైన సమస్య పరిష్కరించలేదన్నారు.మధ్య దళారులు రైతులను దోపిడీ చేశారన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

**పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక**

**భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**

**చట్టం అవగాహన కార్యక్రమములో జిల్లా కలెక్టర్**





ములుగు జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలి. అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.

ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జీ సురేష్, , ఎంపిడిఓ సుమన వాణి, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం



**అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం**

**భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.

భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను వేగవంతానికి డిజిపిఎస్ పరికరం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బ తిన్న పంటల నివేదిక అందచేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచేయుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్

పరకాల, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ గారి తండ్రిగారైన కీ.శే. నల్లెల్ల ఐలయ్య దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి పాడి కల్పనా ప్రతాప్ రెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్,ఏకు రాజు, దర్నా వేణుగోపాల్, లక్కం శంకర్, బొచ్చు మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, మునిగంటి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం... అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు : నాయిని



హనుమకొండ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబందించిన 86 మంది లబ్దిదారులకు రూ.28 43,500 /-ల సిఎం రిలీఫ్ ఫండ్ మరియు 96 మంది లబ్దిదారులకు 96, 11, 136 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్దిదారులకు అందించారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశాబు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూ వరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, మహమ్మద్ అబుబాకర్ చీకటి ఆనంద్, బంక సరళ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, పల్లె రాహుల్ రెడ్డి, గాండ్ల స్రవంతి, అనుకోటి పున్నం, పూర్ణ, కుమార్ యాదవ్, మనోహర్, ఎర్ర మహేందర్, శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుంది

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు తడిసిన వరి ధాన్యాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఎప్పటికప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు.నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అలాగే నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో గ్రామంలో ఉడుత లక్ష్మీ రాజయ్య ఇళ్ళు గాలి దుమారానికి ఇంటి పై కప్పు లేచిపోగా వారిని పరకాల ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

### రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్

### నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకి, ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు. వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే

### బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని ప్రతీకారానికి దిగుతోంది

### సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని ఖండిస్తున్నాం : నాయిని






హనుమకొండ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గారిపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని అన్నారు. ఈ చర్య.. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.పి. కావ్యా, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు, సంగీత్. దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝాన్సి పాల్గొన్నారు.

## కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటుపై అవగాహన

### జిల్లా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో సదస్సు



కన్నాయిగూడెం, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ములుగు జిల్లా పర్యవేక్షణలో కన్నాయిగూడెం మండలంలోని చిట్యాల గ్రామంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ మాజీ ప్రెసిడెంట్ జ్వాలా మధుసుదన్ రెడ్డి సహకారంతో కలిసి గ్రామాన్ని ఎంచుకొని ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కస్టమ్ హైరింగ్ సెంటర్ అనగా రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇచ్చే కేంద్రం. ఈ కేంద్రంలో రైతులకు అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉంటాయి, వాటిని రైతులు అద్దె ప్రాతి పతికన తీసుకువెళ్లి వాళ్ళ వ్యవసాయ పనులు చేసుకొని తిరిగి కేంద్రం లో అప్పగించవలసి ఉంటుంది. ఈ సెంటర్ తో సన్నా చిన్న కారు రైతుల అభివృద్ధి మరియు గ్రామ అభివృద్ధి జరుగుతుంది అని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జి. రత్నాకర్ మండల వ్యవసాయ అధికారి మహేష్, మరియు గ్రామ రైతులు ఇర్ప కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో ఆయిల్ పామ్, పండ్ల, కూరగాయల తోటలలో జాగ్రత్తపై అవగాహన



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న బయ్యారం మండలంలోని బయ్యారం, బాలాజిపేట, ఇర్సులాపురం, కమలాపురం తదితర గ్రామాలలోని ఆయిల్ పామ్ తోటలను, మామిడి తోటలను, కూరగాయల పంటలను సందర్శించి రైతులకు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి నికర ఆదాయం పొందాలని, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తెలిపారు.

**ఆయిల్ పామ్ తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1. ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో, మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలి. జనుము పూత కు వచ్చిన వెను వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూ వేయాలన్నారు.
2. ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలన్నారు.
3. వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరుపక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల నీటి సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలన్నారు.
4. మూడేళ్ళ లోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లేషన్ సాధనంతో (రెండు సార్లు) తొలగించాలన్నారు.
5. అవసరం మేరకు మాత్రమే (అన్ని చెట్లు కాకుండా) ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించాలి. చెలుపు లేదా వృధాగా పచ్చి ఆకులను నరక రాదన్నారు.
6. ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలు వేసినట్లయితే, ఆయిల్ పామ్ తో పాటు అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలన్నారు.
7. ఆయిల్ పామ్ రైతులు, రైతు డైరీలలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను రైతు డైరీలలో నమోదు చేయాలన్నారు.
8. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన ఆయిల్ పామ్ ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను మరియు ఖాళీ ఆయిల్ పామ్ గెలలను, పాదుల్లో మల్చింగ్ గా పరచాలన్నారు.
9. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను, అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలన్నారు.
10. ఎదిగిన ఆయిల్ పామ్ తోటలకు, నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డిఎపి, 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను, 1 కేజి బోరాక్స్ ను విడి విడి గా, నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వలన సమయం మరియు ఎరువులపై ఖర్చు కూడా ఆదా చేయవచ్చన్నారు.

**పండ్ల తోటలు మరియు కూరగాయల తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

మామిడి, జామ, నిమ్మ, సపోటా, సీతాఫల్, పనస, నేరేడు, అవకాడో మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయుట. అంతర పంటల సాగు. వర్మి కంపోస్ట్ వాడకం. లేత చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట. క్లే నీరును పిచికారి చేయుట. చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.

అరటి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలన్నారు.

బొప్పాయి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలని. కూరగాయలు, పుచ్చ మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, షెడ్ నెట్ లో సాగు చేయాలని, మల్బరీ మల్చింగ్ బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారితో పాటు రైతులు వనవాసం అప్పా రెడ్డి, వనవాసం లక్ష్మా రెడ్డి, అంగోతు శ్రీకాంత్ మరియు ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి. కరుణాకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు జి. చంద్రప్రకాశ్, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లకు వెంటనే ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వాలి

### వివిధ ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): వరంగల్ మండలం, పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వరంగల్ తూర్పు జర్నలిస్టుల నాలుగో రోజు దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులకు మద్దతు తెలిపిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు వేల ఇరువై లో దేశాయిపేట లక్ష్మి మెగా టౌన్ షిప్ లో నిరుపేద వరంగల్ తూర్పు జర్నలిస్ట్ లకు రెండు వందల డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగింది. మరియు అప్పటి గ్రామ సభలో మంత్రులు వేదిక పై ఆరుగురికి మాత్రమే ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి మిగిలిన వారికి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఇప్పటి వరకూ ఎవ్వరికీ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తూ ఉన్నదని అన్నారు. ఇప్పటికయినా స్థానిక శాసన సభ్యులు మరియు మంత్రి కూడా అయిన కొండా సురేఖ మరియు ఇంచార్జి మంత్రి మరియు కలెక్టర్ తదితర సంబంధిత అధికారులు స్పందించి నిరుపేద జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లకు ప్రొసీడింగ్ కాపీలు అందివ్వాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితమే ఆ డబుల్ బెడ్ రూమ్ లు ఉన్న కాలనీకి జర్నలిస్టు కాలనీగా నామ కరణం చేయడం జరిగిందని అన్నారు. వీరికి మద్దతు తెలిపిన వారిలో దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మదాసు సురేష్, న్యూ డెమోక్రసీ నేత రాచర్ల బాలరాజు, మానవ హక్కుల నేత గంగుల దయాకర్, తెలంగాణ ఉద్యమ కారులు కొమురయ్య, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు ఐతం నగేష్, ఎం సి పి ఐ నాయకులు సు%శీ%చు జగదీశ్వర్, సామాజిక వేత్త పెరుమాండ్ల లక్ష్మణ్, మైనార్టీ నాయకులు ఫకృద్దిన్, ఎలగందుల నవీన్, సామాజిక వేత్త మెరుగు సాంబన్న, గజ్జెల చంద్రన్న, ఎనబోతుల లక్ష్మణ్, పుప్పాల రామకృష్ణ, ఎం డి సలీం, ధర్మపురి రామారావు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం





## నూతన చట్టంపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణిలో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డీఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్పీ చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పొరేటర్ దివ్యరాణి, పిఏసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు : వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి





పెద్దమందడి ఏప్రిల్ 17.తీన్మార్ న్యూస్ : ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు.రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు.విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ వి.నరేందర్



ఆత్మకూరు ఏప్రిల్ 17 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటిపిలు చెప్పరాదన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్లు చెప్పిన మాటలు నమ్మవద్దని అన్నారు మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయని పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్లలో హమాలీలకు వసతులు కల్పించాలి



ఆత్మకూర్ ఏప్రిల్ 17 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీ పనిచేస్తున్న హమాలి కార్మికులను ఉద్దేశించి ఏ ఐటియుసి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి%ఖ% మోష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర హమాలీ పని చేస్తున్న కార్మికులకు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండుటెండలో వరి ధాన్యాన్ని తూకాలు చేస్తూ లారీలకు లోడ్ చేసి పంపుతున్న హమాలీ కార్మికులకు తాగేటందుకు నీళ్ల వసతి, కల్పించాలని అలాగే వారు విశ్రాంతి తీసుకునేందుకు టెంటు ఏర్పాటు చేయాలని మరియు వడదెబ్బకు గురికాకుండా రైతులకు మరియు హమాలీలకు రక్షణ కొరకు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు మాట్లాడినారు ,అదేవిధంగా మే ఒకటవ తేదీన జరిగే దేశవ్యాపిత కార్మిక దినం సందర్భంగా కార్మికులందరూ మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మరియు మే 20వ తేదీన కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు భాస్కర్, చెన్నప్ప, బాలన్న ,వెంకటన్న, గోకరి కురుమన్న, రాయులు, లక్ష్మన్న, రాములు, రాజు ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన నకిలీ విత్తనాలు



### నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి.

### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్17(తీన్మార్ న్యూస్) రైతులకు నకిలీ విత్తనాలు శాపంగా మారాయి.నకిలీ విత్తనాల విక్రయాలు మార్కెట్లో జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి.మార్కెట్ మాయగాళ్లను కట్టడి చేయడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు.కొందరు అధికారుల నిర్లక్ష్యం,మరికొందరి చేతివాటం రైతులకు కన్నీటిని మిగులుస్తున్నాయని,నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారంనాడు వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి,ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు.సర్కారీ అధికారులు డీలర్లతో కుమ్మక్కై ఫర్టిలైజర్స్ దుకాణాల వద్ద నెల మాములకు అలవాటు పడి తనిఖీలు తూ తూ మంత్రంగా తనిఖీలు చేసి రైతులను ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫర్టిలైజర్స్ దుకాణాలు నిబంధనలు తుంగలో తొక్కి నిషేధిత పురుగుమందులు విత్తనాలు జోరుగా విక్రయిస్తున్నారు.అయినా అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుతున్నారు.అలంపూర్ నియోజకవర్గం,మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు.ఆరుగాలం కష్టపడి తిండితినక,నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కి, ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. రైతులకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని,ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని,తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు. వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,రైతులు కొండన్న,ఆంజనేయులు, వెంకటేష్,విష్ణు గౌడ్,మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన : గ్రామ కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు

### గుడిసె కాలిన బాధితురాలికి మొదటి ఇందిరమ్మ ఇల్లు : ఎంపీడీవో సద్గుణ

పెద్దమందడి ఏప్రిల్ 17 తీన్మార్ న్యూస్ వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోనీ రైతు వేదిక భవనంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో ఎంపీడీవో సద్గుణ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ అల్వాల గ్రామానికి ఎమ్మెల్యే మెఘరెడ్డి కృషి తో 30 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలైన లబ్ధిదారులకు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొదటిగా నిరుపేద గుడిసే ఉన్న వాళ్ళ స్థలాలకు ఇవ్వాలని, అలాగే నెలరోజుల క్రితం అల్వాల గ్రామంలో నిరుపేద కుటుంబీకురాలైన నక్క అంజనమ్మ గుడిసె విద్యుత్ షాక్ తో దగమైంది, గ్రామంలో మొదట ఇందిరమ్మ ఇల్లు ఆవిడకు శాంక్షనైందని మొదటి ప్రాధాన్యత ఆ నీరు పేద కుటుంబం వారికి ఇస్తున్నామని ఆవిడ తెలిపారు. ఈ క్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ జి.సుదర్శన్ రెడ్డి అల్వాల గ్రామ అభివృద్ధికై తోడ్పడుతున్న ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొందల .కురుమూర్తి ,ఎస్.ఆంజనేయులు కే.సంధ్య, ఎస్.అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు





## నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### దళితవాడలో సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి





పెద్దమందడి ఏప్రిల్ 17. తీన్మార్ న్యూస్ : నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మారుమూల ప్రాంతాల్లోని పేదలు సైతం, ఎమ్మెల్యే,ఎంపీ, కలెక్టర్లు, సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రం దళితవాడలోని నరసమ్మ ఇంట్లో ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డి.సి.సి.బి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పెద్దమందడి మండల తాసిల్దార్ సరస్వతి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు అర్హులయ లబ్దిదారులకే ప్రాధాన్యత



పెద్దమందడి ఏప్రిల్ 17..తీన్మార్ న్యూస్: పెద్దమందడి మండల గ్రామాల్లో నిరుపేదలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో సద్గుణ తహసిల్దార్ సరస్వతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కమిటీ సభ్యులు నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రభుత్వ నిబంధన మేరకు కమిటీ సభ్యులకు ఇచ్చే నివేదిక ఆధారంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు..ప్రభుత్వ నిబంధనలే మేరకు మొదటిగా నిరుపేదలు గుడిసె ఉన్నవాళ్లు ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు కమిటీ సభ్యులు ఎంపిక చేసిన జాబితాతో అధికారులు పర్యవేక్షణ చేసి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. ఎలాంటి అవకతవకులు లేకుండా రాజకీయాలకతీతంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,మండల అధికారులు పాల్గొన్నారు...





# హైదరాబాద్‌కు షాక్

## ముంబై ఇండియన్స్ ఘన విజయం

ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. 6 వికెట్లు కోల్పోయి 163 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐపీఎల్ తాజా సీజన్‌లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ మరోసారి ఓటమి చవి చూసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 6 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. హైదరాబాద్‌కు ఇది ఐదో పరాజయం కాగా ముంబైకి ఇది మూడో విజయం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్.. ముంబై బౌలర్ల ధాటికి కాస్త తడబడింది. కేవలం 162 పరుగులకే పరిమితమైంది. అభిషేక్ శర్మ (40), హెన్రిచ్ క్లాసెస్ (37) మాత్రమే ఫరవా లేద నిపించారు. మందకొడి ఆటతో ట్రావిస్ హెడ్ (28), సింగిల్ డిజిట్ స్కోరుతో ఇషాన్ కిషన్ (2) నిరాశపరిచారు. చివరి ఓవర్‌లో అనికేత్ వర్మ రెండు సిక్సులు బాదడంతో స్కోరు ఓ మోస్తరు స్థాయికి చేరుకుంది. ముంబై బౌలర్లు విల్ జాక్స్ రెండు వికెట్లు, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ చెరో వికెట్ తీశారు. చివరకు హైదరాబాద్ 20 ఓవర్లలో ఐదు వికెట్లో కోల్పోయి 162 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై జట్టులో ర్యాన్ రికెల్టన్ (31), విల్ జాక్స్ (36), రోహిత్ శర్మ (26), సూర్యకుమార్ (26), హార్దిక్ పాండ్యా (21) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. స్వల్ప లక్ష్యాన్ని సునాయసంగా ఛేదించారు. బౌలింగ్‌లో వెనక పడ్డ హైదరాబాద్ చివరకు ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లు, ఎషాన్ మలింగ రెండు వికెట్లు తీశారు.

## జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నా

ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలప డేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేప థ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాం టి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. 'కాండిడ్ విత్ కింగ్స్' అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు తెలిపాడు. "పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను.



## సూర్య, శ్రేయస్, పృథ్వీషా తప్పనిసరిగా ఆడాల్సిందే

ముంబై క్రికెట్ అసోసియేషన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ సహా ముంబై ఆటగాళ్లందరికీ కొత్తగా ఆదేశాలను జారీ చేసింది. ఇక నుంచి ముంబై తరపున క్రికెట్ ఆడే ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని ఎంసీఏ తెలిపింది. ఐపీఎల్ ఆవిర్భావం తర్వాత ఎన్నో టీ20 లీగ్ లు పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ముంబై టీ20 లీగ్ కూడా అలాంటిదే. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్ ను నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే మే 26 నుంచి జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు ఎంసీఏ షెడ్యూల్ ను ఖరారు చేసింది. టీ20 ముంబై లీగ్ కు సంబంధించి ఈ సీజన్ ను ప్రత్యేకంగా నిలిపిందుకు గానూ.. దేశవాళీ క్రికెట్ లో ముంబైకి ఆడుతున్న టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అజింక్య రహానే, సూర్య కుమార్, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, పృథ్వీ షా వంటి ఆటగాళ్లు ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోతే, వారు ఈ లీగ్ లో ఆడాల్సి ఉంటుందని ముంబై క్రికెట్ అసోసియేషన్ కొత్త ఆర్డర్ జారీ చేసింది. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ టీ20 ముంబై లీగ్ కు మరింత ప్రాచుర్యం కల్పించాలని యోచనలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ అందరు ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడటం తప్పనిసరి చేసింది. భారత జాతీయ జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే సహా అందరు ఆటగాళ్లను కూడా ఈ లీగ్‌లో ఆడాలని ఆదేశించారు. దీనికి సంబంధించి ఎంసీఏ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "ముంబైలోని అందరు భారత ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడవలసి ఉంటుందని సమాచారం అందింది. ఈ లీగ్ ఐపీఎల్ తర్వాత వెంటనే ప్రారంభం కానుంది. భారత జట్టు తరపున ఆడుతున్న లేదా గాయపడిన ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఇవ్వబడుతుంది" అని పేర్కొంది. టీ20 ముంబై లీగ్‌లో ఆడే ప్రతి భారతీయ ఆటగాడికి రూ.15 లక్షలు ఇస్తామని.. ఇది వేలంలో వచ్చిన డబ్బు నుంచి వేరుగా ఉంటుందని ఎంసీఏ తెలిపింది. "టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు భారత ఆటగాళ్లకు అసోసియేషన్ విడిగా రూ. 15 లక్షలు ఇస్తుంది. ఇది కాకుండా, వారు వేలం నుండి విడిగా సంపాదిస్తారు. మేము బేస్ ధర, ఇతర వివరాలపై పని చేస్తున్నాము" అని ఎంసీఏ తెలిపింది. రాబోయే లీగ్‌లో పాల్గొనడానికి దాదాపు 2800 మంది స్థానిక ఆటగాళు నమోదు చేసుకున్నారు. టీ-20 ముంబై లీగ్ వేలం మే నెలలో జరగనుంది. మే 26 నుండి టోర్నమెంట్‌ను ప్రారంభించాలని అసోసియేషన్ పరిశీలిస్తోంది.

## సపోర్ట్ స్టాఫ్‌పై బీసీసీఐ వేటు

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది. ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయిం ది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ దస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్ కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## స్టార్క్ వల్లే గెలిచాం

● ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్




మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. 18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.



# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

## జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు


స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజ మౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆ ర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.





## కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.



## ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు

### కేరళ సినిమా అవార్డుల ప్రదానం

తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రి మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.



## బీచ్‌లో అందాల బికినీ శిల్పం

రెండు దశాబ్దాల క్రితం తమిళ్ మూవీ 'మద్రాసి' సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా వేదిక అందం ఏమాత్రం తగ్గలేదు. ఈమధ్య కాలంలో వేదిక సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ మొదటి నుంచి అందంగా, గ్లామర్ గా కనిపిస్తూ వస్తున్న వేదిక ఇప్పుడు కూడా ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపిస్తూ సోషల్ మీడియాలో నెటిజన్స్‌ను కవ్విస్తోంది. తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. తెలుగులో 2007లో నందమూరి కళ్యాణ్ రామ్‌తో కలిసి 'విజయదశమి' సినిమాతో అడుగు పెట్టిన వేదిక ఆ తర్వాత చాలా తెలుగు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. తెలుగులో ఈమె బాలకృష్ణకు జోడీగా రూలర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగులో ఈమె గత ఏడాది రజాకార్, ఫియర్ సినిమాల్లో నటించి మెప్పించింది. గత ఏడాదిలోనే ఒక తమిళ్ సినిమాను కూడా చేయడం ద్వారా గత ఏడాది బిజీ బిజీగా ఉంది. ఈ ఏడాది రెండు లేదా మూడు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## అందమైన ప్రకృతిలో అందాల ప్రగ్యా

తమిళ్ మూవీ 'విరాట్టు'తో 2014లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈమె మొదటి సినిమా కంచె అనుకుంటారు. కానీ అంతకు ముందు ఈమె మిర్చిలాంటి కుర్రాడు అనే సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమా విడుదల అయిన తర్వాతే క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా నటించిన 'కంచె' సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేశారు. కంచె సినిమా విడుదలైన వెంటనే ప్రగ్యా జైస్వాల్‌కి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కింది. ఆ సినిమాలో అందంతో పాటు నటనతో మెప్పించడంతో రాబోయే కాలంలో కాబోయే స్టార్ హీరోయిన్ అంటూ చాలా మంది ప్రగ్యాను ఆకాశానికి ఎత్తారు. కానీ ఆమెకు కాలం కలిసి రాలేదు.కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ చాలా సినిమాలు చేసింది. కానీ పెద్ద విజయాలను మాత్రం సొంతం చేసుకోలేక పోయింది. ఒక వేళ సినిమాలు సక్సెస్ అయినా ఆమెకు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. మొత్తంగా ప్రగ్యా జైస్వాల్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌లను సొంతం చేసుకోలేదు, అంతే కాకుండా స్టార్ హీరోలకు జోడీగానూ సినిమాలో నటించే అవకాశాలు దక్కించుకోలేక పోయింది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోల కారణంగా మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. దాంతో ఈమె ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతున్నాయి.



## కృతి షెట్టి.. డెనిమ్ స్కర్ట్ లో హీటెక్కించేచేసిందిగా..

టాలెంట్ తో పాటు గ్లామర్, స్టైల్ పరంగా కూడా కృతి షెట్టి ఎప్పుడూ ఫ్రంట్‌లోనే ఉంటుంది. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు తన లేటెస్ట్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో ఫుల్ అటెన్షన్ దక్కించుకుంది. ఓ బ్రాండెడ్ హూడీ, షార్ట్ డెనిమ్ స్కర్ట్, స్టయిలిష్ యెల్లో షూస్ లో కృతి ఇచ్చిన స్టన్నింగ్ పోస్టులు ట్రెండింగ్‌లోకి వచ్చాయి.

ఇన్‌డోర్ లో సాఫ్ట్ లైట్ ఎఫెక్ట్ తో తీసిన ఈ ఫోటోలు.. కృతి ఫ్యాషన్ సెన్స్ ఎంత మోర్డన్‌గా మారిందో చూపిస్తున్నాయి. ఆమె వేసుకున్న క్రీమ్ కలర్ హూడీపై ఉన్న డిజైన్, హెయిర్ స్టైల్, అలాగే జీన్స్ షార్ట్‌పై వేసుకున్న పోజ్ లు ఫ్యాన్స్ కి కొత్తగా అనిపించాయి. ముఖ్యంగా మినిమల్ మేకప్ లోనూ ఆమె ఫేస్ గ్లో, ఎక్స్‌ప్రెషన్స్ అసలు మిస్ కాలేదని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. కృతి ఈ ఫోటోషూట్ ద్వారా ప్రముఖ బ్రాండ్ కి ప్రమోట్ చేస్తోంది. ఇది కృతి కెరీర్ లో బ్రాండింగ్ పరంగా మరో ముందడుగుగా భావించవచ్చు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463